# రెండవ మలుపు

## పసుపులేటి మల్లికార్జునరావు

కృష్ణా !

ఇది చదివి నువ్వు నన్ను అసహ్యించుకున్నా ఆశీర్వాదంగానే భావిస్తాను.

రెండేళ్లయింది— మన ఇద్దరి మధ్యా ఈ ప్రణయానుబంధం అల్లుకుని. అయినా నా ప్రణయానికి నీ నుండి ఏ అర్థమూ, ఆనందమూ లభించే ఉండలేదు. ఏ దుష్ఫలితాలకు బాధ్యత వహించవలసి వస్తుందోనన్న పిరికితనం చేత, పవిత్రత అన్న పదాన్ని సృష్టించి, నన్ను దూరంగా ఉంచావు. నేనెంత ప్రయత్నించితే, అంత బలమైన అడ్డుగోడలు నిర్మించావు. నీకు తెలుసో, తెలియదో గానీ— స్త్రీలో ఒక పట్టాన రాగ భావాలుదయించవు. కాని దానికి అంకురార్పణ అంటూ జరిగితే అదొక జలపాతం. వరద గోదావరి. ఒక్కొక్కసారి దావాగ్ని, కూడా అయి సర్వనాశనానికి కారణమవుతుంది.

జీవితంలో ఏదో ఉద్యోగం సంపాదించి స్థిరపడే దాకా వివాహోద్దేశ్యమే నీలో లేదని— నీ మాటల వల్లనే తెలుసుకున్నాను. మనం త్వరపడి పెళ్ళాడితే లేనిపోని చిక్కులు కలిగి కష్టాలు పడవలసి వస్తుందనేగా నీ భావం. పిచ్చితనం! ఆ కష్టసుఖాలను జంటగా భరించినపుడూ మధురానందమే !

మధ్య తరగతి కుటుంబీకుడు... సంతానంలో కుచేలుడు— పంథొమ్మిదేళ్లు నిండినా నా పెళ్ళి చెయ్యలేని నాన్న నా భారాన్ని వదుల్చుకునేందుకు ఒక రెండవ పెళ్ళివాడితోనే పెళ్ళి నిశ్చయించాడు.

నువ్వు మవునం వహిస్తున్నావు. చూస్తూ వయసు చెల్లిన వాడి భార్యనూ కాలేను. అందుకే నేనొక నిశ్చయం చేసుకున్నాను. లేచిపోటానికి. ఎవరితో నంటావు. ఎవరైతేనేం— నీలా ప్రతి దానికి గిరిగీసుకునే భయస్థుడు మాత్రం కాదు. నేనంటే పడిచచ్చేవాడు. నేను ఒక్కసారి కన్నెత్తి చూసినా చాలు, అని ఎన్నో వాగ్దానాలు చేసేవ్యక్తి.. తనతో హైదరాబాదు తీసుకు వెళ్ళి పెళ్ళాడతానని అన్నాడు. ఈ రాత్రే ప్రయాణం. ఈ నాటి నుండే మన ప్రేమను మరచిపోటానికి ప్రయత్నిస్తాను. అందువల్ల నాకేం లాభంలేదు గనక.

నీలో చిత్త సంస్కారం ఉంది. అయినా తగని తగని పిరికితనముంది దాని మారుపేరు మంచితనం, సంస్కారాలేమో అన్పిస్తుంది. కోరికలను బలవంతంగా అణచుకోవటం వల్ల ప్రయోజనం లేదనీ, నీకూ తెలుసు. సాధ్యమైనన్ని కోరికలు తీరుతున్నపుడే జీవితాని కర్థమూ, రుచీ కన్పిస్తుంది. లేకపోతే నిస్సారమూ, నిరాశా పూరితమూ అవుతుంది.

నీలోని ఈ బలహీనత మీద కసితో, లేదా నాలోని సుఖాల చాపల్యం వల్ల, నేను ఇలా పోతున్నాను. నువ్వు ఏ కొంచెం చొరవ చూపించినా నేను నీది ఉండేదాన్నేమో ? అసలు చొరవే ఉన్నట్లయితే ఇదంతా ఎందుకు ?

నీలాంటి వాళ్లు జీవితంలో, అన్ని విధాలా అణగారి పోతారు. మానసికంగా మీరు పసివాళ్లు నా గురించి నాకే బెంగ లేదు.... నువ్వు క్షణాల్లో మరిచిపోతావు. అదే వద్దు క్షణాలను మలుచుకోవటం నేర్చుకో. చప్పగా బ్రతికితే ఈ లోకంలో పుట్టినందుకు సార్థకత ఏమిటి ?

—వసుంధర.

* * •

ఇక్కడికి బదిలీ అయివచ్చాక నన్నాకర్షించిన దృశ్యం ఒక్కటే. బడి నుంచి ఇంటికి వచ్చిపోయే దారిలో మూడు మలుపులున్నాయి. ఎటునుంచి వెళ్లినా మధ్య మలుపులో ఒక పాతకాలపు గడ్డి యిల్లు ఉంది. దానికి రెండు వేపులా ఉన్న అరుగుల మీద ఆరేళ్లు సుమారుగా ఉన్న ఒక పాప తరచు నాకు అవుపిస్తూ ఉంటుంది. పలకమీద ఏదో వ్రాసుకుంటూ, బాలశిక్షలో అక్షరాలు కూడబలుక్కుని చదువుతూనో, లేక వట్టిగానే అరిందాలా కూర్చుని కాళ్ల చుట్టూ చేతులు చుట్టి వచ్చి పోయే వాళ్లను, తన అర్చిప్పలంతేసి కళ్లతో జిజ్ఞాసువుగా చూస్తూ ఉంటుంది. ఈ దృశ్యానికి నేపథ్య సంగీతంలా, ఆ ఇంట్లో నుంచి బట్టలు కుట్టే మిషను చప్పుడు వినవస్తూంటుంది. చప్పుడును బట్టి చేతి మిషనుగా గ్రహించవచ్చు.

ఆ పాపను మొదటిసారి చూసినపుడు— ఎక్కడో చూసిన గుర్తు వచ్చింది. ఎక్కడో మాత్రం ఎంతకూ స్ఫురించలేదు. పెద్దవాళ్ళయితే ఎక్కడో చూశాననుకోవచ్చును. ఆరేళ్ళు నిండని ఈ పాప నాకు ఎక్కడ అగుపించి ఉంటుంది ? ప్రతి రోజూ జ్ఞాపకం తెచ్చుకో ప్రయత్నిస్తూనే ఉన్నాను.

అప్పుడప్పుడూ ఆ ఇంట్లో నుంచి ఒక స్త్రీ కంఠం వినవస్తుండటం తప్ప అంతకు మించి నాకు ఇంటిని గూర్చి కించిత్తు గూడా తెలియదు.

బుధవారం నాడు పిల్లల కాంపోజిషన్ పుస్తకాలను దిద్దుతూ, వాళ్ళురాసిన భావకు నవ్వుకుంటూ కూర్చుంటే, శారద వచ్చి గుర్తు చేసే దాకా టైమే తెలియలేదు. స్కూలుకు పది నిముషాలు ఆలస్యంగా బయల్దేరాను. అక్కడికి రాగానే ఇంటి అరుగు మీద— అనుకున్నట్టే— పాప కనబడలేదు. మామూలు— మిషను చప్పుడు.

స్కూలుకు చేరేసరికి ప్రార్థన ముగిసింది. ఆలస్యంగా వచ్చే పిల్లలు పరుగులో వస్తున్నారు. పిల్లల రణగొణ ధ్వనులు, ఉపాధ్యాయులు సైలెన్సు అన్న కేకలు— కాస్త సందడిగానే ఉంది. మొదటి పిరియడ్ నాకే క్లాసు లేకపోవటం వల్ల నెమ్మదిగానే వస్తున్నాను. గేటుదాటి లోపలకు వస్తుండగా, ముళ్ళ తీగల వెనకాల పూల మొక్కల గుబుర్ల మధ్య ఎవరో వెక్కివెక్కి ఏడుస్తున్న శబ్దం వినపడింది. ఆగి పరిశీలనగా చూశాను. నన్ను చూసి దడుసుకుని కాబోలు, మాస్టరుగార్ని కావటం వల్ల దెబ్బలు కొట్టడానికే వస్తున్నాననుకుని మరింత వెక్కిపడుతూ ఏడుస్తున్నది.

రోజూ నా కా ఇంటి అరుగుమీద కన్పించే పాప. తను ఈ బళ్ళోనే శిశు తరగతిలో ఉంది. సాధ్యమైనంత మృదువుగా "ఎందుకేడుస్తున్నావమ్మా ?" అనడిగాను.

పెద్దల కోపతాపాలను తెలుసుకునే శక్తి పిల్లల్లో ఉంది. నా కంఠంలో మెత్తదనం గ్రహించి "అమ్మ.. అమ్మ.. కొట్టింది" అన్నది.

"ఎందుకు కొట్టింది?" మరింత లాలనగా అడిగాను.

"మరేమో... నిన్నేమో... జీతం డబ్బులిస్తేనూ సంచిలో వేసుకున్నా... అవేమోనే... అవేమోనే... ఎక్కడో పడ్డాయి..."

అర్థమయింది. మిషను దగ్గర కత్తిరింపుల్లో మిగిలిన రకరకాల గుడ్డ ముక్కలను అతుకువేసి తయారు చేసిన ఆ రంగు రంగుల సంచీ ఏమంత క్రొత్తది కాదు. ఏ మూలనో కుట్లు వూడి, లేదా చిల్లి పడి ఉంటుంది. డబ్బులు జారిపడి ఉంటాయి నిన్నటి జీతం బళ్ళో యిచ్చావా అని ఇవాళ ఆరాకు వచ్చి ఉంటుంది. ఫలితం దెబ్బలు. లేత చెక్కిళ్ల మీద దెబ్బలు తిన్న ఎరుపుదనం, ఏడ్చి ఉబ్బినట్లున్న కళ్లు దాన్ని స్పష్టం చేస్తున్నాయి.

"మళ్లీ డబ్బు తెచ్చావా?" అనడిగాను.

లేదన్నట్లు అడ్డంగా తలూపింది. "టీచర్ క్లాసులోకి రానివ్వనన్నదా?" అన్నాను.

అవునన్నట్లు తలవూపి చెప్పింది.

ఇంట్లో దెబ్బలు. ఇక్కడికి వస్తే క్లాసుకు రానివ్వక పోవడం బిక్క ముఖంతో ఏడుపుతో దిగులుగా అవుపిస్తున్న పాపను చూస్తే జాలి వేసింది.

"టీచర్‌తో నేను చెప్తాలే రా!" అంటూ చేయి పట్టుకున్నాను. ఉలిక్కి పడింది. అంతలోనే కళ్ల నీరు జలజలా రాలింది. పెద్దగా ఏడవటమే తక్కువ. బహుశా మాస్టరు గార్లు అంత చనువుగా మాట్లాడి ఉండక పోవటమే కారణం కావచ్చు. ఉపాధ్యాయులంతా దండించే వారుగానే కోప్పడే వారుగానే ఎక్కువగా పిల్లలకు తెలిసి ఉంటారు. బుజ్జగింపు మాటలు చెప్పి క్లాసుకు తీసుకు వెళ్లటం కాస్త కష్టమే అయింది.

తరగతి గదిలో శ్రీమతి విశాలాక్షి నల్ల బల్ల మీద బొమ్మల వర్ణమాల పెట్టి ఒక్కొక్కళ్ళనే నిలబెట్టి వాటికి ఉచ్చారణలను నేర్పుతున్నది.

నేను లోపలికి రాగానే పిల్లలంతా లేచి నిల్చున్నారు. నవ్వుతూ అయిదో తరగతి మాస్టారు ఆ ఆల్లోకి వచ్చారే! అంది విశాలాక్షి.

"ఆఁ! ఏంలేదు. పాపను క్లాసుకు రావద్దన్నారుటగదా?" అన్నాను పాప భుజం మీద చేయి వేసి. పాప ఎక్కిళ్ళతోనే సిగ్గుపడి తల దించుకుంది.

'రా' వద్దనలేదు. ఫీజు చెల్లించ లేదు. విన్నడిగితే ఏడుపు మొహం పెట్టింది. పోనీ యివ్వాళయినా

తెచ్చావా అంటే— అనే మాటలు: "పొద్దున్నుంచీ గారేమో సాయంత్రానికల్లా తెక్క అప్పచెప్పమని..."

మాటల్లోనే చటుక్కుని మెరుపులాంటి ఆలో చన తట్టింది. విశాలాక్షి మాటలు పూర్తి చెయ్యక ముందే అన్నాను, "చిన్న దబ్బాసే, ఎక్కడో పారే సింది. మళ్ళీ పారేస్తుందని వాళ్ళమ్మగారు నాకిచ్చి పంపింది.! జేబులో మిగిలి ఉన్న పావలా బిళ్ళ తీసిచ్చాను. అదృష్ట వశాత్తూ ఆ చిల్లర పిల్లలకు నెల జీతం పావలా మాత్రమే.

పావలా తీసుకుని "రేపీను తర్వాత పంపిస్తాను. "కృష్ణా! వెళ్ళికూర్చో. అబద్ధాలు కూడా చెబుతున్నావన్న మాట!" అంది కాస్త గట్టింపు స్వరాన.

నాలో నాకే ఉలిక్కి పాటు. విశాలాక్షి నా అబద్ధాన్ని ఏమి గట్టిందా? తనకెలా తెలుసు? ఎలా తెలుసు? మళ్ళీ అంతలోనే ఆమె ఆ పావలా సంబోధించిందని తెలిసి— కుదుట పడ్డాను. అంటే ఆ పిల్ల పేరు కూడా కృష్ణ— అన్నమాట. మా ఇద్దరి పేర్లూ తమాషాగానే కలిసినాయి. ఆ పేరును గురించి నేనేమీ అడగలేదు. అసలు సంగతి బయట పడలేదు. విశాలాక్షికి కృతజ్ఞత చెప్పి క్లాస్‌రూములోకి వచ్చాను.



వచ్చాక గూడా అదే ఆలోచన.

ఒకటి నాకు బాగా తెలుసు. ఆ పాప పితృవిహీన మరి వేరే దిక్కు లేని తల్లి— తల్లి గాక తండ్రిగూడా అయింది. తన కన్న కడుపు అదుని, భవిష్యత్తును తీర్చి దిద్దాలన్న పట్టుదలే నిత్యమూ నేను వినే ఆ విషను చప్పుడు కావచ్చు. తన గర్భంలో తన రక్త మాంసాల్లో భాగమిచ్చి, రూపుచ్చి ఆ నేరానికి ఆ మమతకు, తనలోని ఎన్ని రక్తాంశాలను ఎన్ని స్వేద బిందువులుగా తర్పణమొదిలితే ఆ నాపక పావులా సంపాదిస్తుందో. ఆమెకే ఎరుక, గనుకనే— పాప పావలా పారేసిందని, తన రక్తమే నేల పాలయిందన్న దుఃఖం కోపంగాకా బిడ్డను దెబ్బలు కొట్టి ఉంటుంది. పావులా విలువ ఏమంత ఎక్కువగాక పోవచ్చు. ప్రతి పైసనూ రూపాయిగా ఎంచుకునే పేద కుటుంబాలకు అదే ఎక్కువ.. కష్టార్జితం నిరుపయోగంగా పోతే కలిగే బాధ నేనూ అనుభవించాను.. డబ్బు విలువ ఏమిటో గూడా నాకు తెలుసు అందుకు నిదర్శనం నాలుగు రోజుల్నుంచీ నా జేబులో కాపురమున్న పావులా. పత్రికలూ, పుస్తకాలూ, సినిమాలు, హోటళ్ళవంటి ఖర్చులు లేకపోవటం వల్ల — అసలు నేను ఖర్చుకు వెనుకాడే వాడిని కనుక అదలాగే ఉంటుంది. మధ్య తరగతిలో పుట్టి పెరిగి, డబ్బు విలువ మీద పాఠాలు నేర్చుకున్న నేను సిగరెట్ కూడా అలవాటు చేసుకునే ధైర్యం చెయ్యలేదు. ఆరోగ్య దృష్ట్యా గాకపోయినా ఆర్థిక దృష్ట్యానే ఎక్కువ భయపడ్డాను. అలా భయ పడటమే ఇప్పుడు మంచి ఉపయోగిస్తుంది.

ఆ పావలా పాపకు, ఒక కష్ట జీవి భారంలో పెద్ద వంతు తగ్గించటానికి అయినా ఉపయోగ పడిందన్న సంతృప్తి నా మనస్సుకెంతో హాయి నిచ్చింది.

* * *

మధ్యాహ్నం భోజనానికి వచ్చి భోంచేస్తుండగా బయట ఆడుకుంటున్న చిట్టి తల్లిని ఎవరో అడుగు తుండటం వినబడింది. "అమ్మగారు ఉన్నదా?" అని మరో నిముషంలో చిట్టి తల్లి, గాలిలా పరిగెత్తుకు వచ్చి "గుడ్డలామె వచ్చిందే!" అన్నది తల్లివేపు చూస్తూ.

ఆ చూపు అర్థాన్ని నాకు అందచేస్తూ "మా అమ్మ పంపించిన గుడ్డ పాపకు గౌన్లుకుట్ట మని ఇచ్చాను. అద్దాన్ను కావాలన్నది. మీరేమో పెట్టె తాళం చెవులు జేబులో వేసుకు వెళ్ళారాయెను ఇప్పుడు రమ్మన్నాను!" అంది.

ఆ వచ్చిందెవరో అర్థమయింది. కృష్ణ తల్లి. అయిదు పంటల గడపలేని ఈవూళ్ళో ఆమె తప్ప బట్టలు కుట్టే వారెవరూ ఇక్కడ లేరు.

"వెళ్ళి అదేమిటో చూసిరా!" అన్నాను శారద వెళ్ళింది. పెట్టె తెరిచిన చప్పుడు వినబడింది. దాంతో పాటు ఆమె స్వరం వినబడింది. "రెండు గౌన్లు అయ్యాయి. ఇంకొకటి కాగానే మా అమ్మాయితో పంపిస్తాను. మిగతా డబ్బు కూడా....

"అయ్యాకనే ఇస్తారెండి! శారద స్వరంలో ఏ మార్పూ లేదు."

ఆమె ముఖ కవళికలు, శారద పెదవి విరుపులను చూడాలనిపించింది. ముఖ్యంగా కృష్ణ తల్లి ఎలా ఉంటుందా?.... కాని నేనిప్పుడు పీట మీదనుంచి లేచి వెళ్తే శారద ప్రకటించే యుద్ధం, ఓ పట్టాన తట్టుకోవటం కష్టం. ఛ్ఛ! ఆమె కొంచెం వెనకో ముందో వస్తే ఏం? అసలు నాదొక దరిద్రపు జాతకం. ఏదయినా క్షణాల తేడాల్లోనే తప్పిపోతూ ఉంటుంది.

లోపలికి రాగానే "మిగతా డబ్బియ్యక పోయావా? ఎప్పుడయినా వచ్చేదే గదా?" అన్నాను శారదతో.

మూతి ముప్పయి మూడు వంకర్లు తిప్పి "అన్నట్టే! డబ్బంతా చేతికిస్తే వాళ్ళు పని చేస్తారా ప్రదక్షిణాలు చేయించుకోరూ! అంది.

"అందరలాగే ఉంటారా?

"కొందరయినా ఉంటారుగా!"

"ఆవిడకు నిజంగానే అవసరం ఉందేమో?"

"పాపం ఏమిటమ్మా అంత జాలి?" అనుమానం తగిలినట్లు చూసింది. ఈ మాట్లా అలా కొనసాగి తేమా ఏదో హంగమా జరుగుతుంది. అన్నాను "నీకని మీ పుట్టింటివాళ్ళు పంపారు గానీ, మా చిట్టి తల్లి గౌన్లకు కాదుగా ఆ గుడ్డ!" అని.

"ఇది బావుంది! దానికీద రాశారా ఏం? అయినా దానికున్న వెన్ని?"

"నీకు మాత్రం ఉన్న వెన్ని?"

ఈ క్రాస్‌కు — గరిట గణగణ లాడిస్తూ "నాకు లేకుంటే ఏమిట. పసిది. ఆడుకునేపిల్ల. వట్టినే మాపుకుంటుంది. ఒకటికి రెండు లేకపోతే వచ్చేది అసలే వానాకాలం" అంది తన ముందు చూపును వ్యక్తపరుస్తూ.

తల్లి అవుతూనే తన లోనికి ఈ మాతృత్వపు వాత్సల్యాలను పొందుతున్నది స్త్రీ. లేక ఏ పెళ్ళి కూతుర్నోచేసుకుని, వానాకాలపు బురదలో నడి పుస్తాన శారద కిది ఎవరు చెప్పారు? కృష్ణ యొక్క తల్లితో ఏదంటే కడుపుతీపి దాగి ఉన్నదో అది శారదలోనూ ఉంది. అందరి తల్లుల్లోనూ ఉంటుంది. శారద—భర్త అనే వ్యక్తితో కష్ట సుఖాలను పంచుకుంటూ సాగుతున్న వ్యక్తి. ఆ కృష్ణ తల్లి తన బిడ్డకోసం—అన్నీ అయి, ఒంటిగా— అతి బరువైన బ్రతుకీడుస్తున్న అభాగ్యురాలు

స్కూలుకు వచ్చాను. వస్తూ ఆమె కిచ్చిన అద్దాన్ను ఎంతని అడిగి ... అని చెప్పింది శారద. నవ్వు, జాలి ... నన్నావరించింది. ఈ పావలా ఆమె తన పాప ఫీజు కోసమే అడిగి ఉంటుంది.

మొదటి గంట నాలుగవ తరగతి పిల్లలకు సామాన్యశాస్త్రం ఉంది. చెప్పి బెల్ కాగానే స్టాఫ్ రూములోకి వచ్చాను. స్టాఫ్ రూమంటే—ప్రత్యేకంగాలేదు. పెద్ద గదిలో మధ్య స్క్రీన్ స్టాండు లనుపెట్టి అవతల హెడ్మాస్టరుగారికి, ఇవతల ఉపాధ్యాయులంతా కూర్చునేందుకు ఏర్పాటు చేశారు.

ఎవరివో మాటలు వినబడుతున్నాయి. సూర్యావర్తం మాస్టరు ఒక్కడే ఉన్నాడు. కుతూహలంగా చెవిపెట్టి వింటున్నాడు. నన్నుచూసి వెకిలిగా నవ్వాడు.

"నాకా అభిమానం ఉంది. అడుక్కు తినటం లేదు. నా బిడ్డకు ఫీజు చెల్లించేటంత ఉదారతను నే నాశించను. నా మానాన నన్ను బతకనిస్తే అదే పదివేలు."

"నే చెబుతాను!" హెడ్మాస్టరుగారి స్వరం


తెరలోనుంచి ఒక స్త్రీ ఆకారం మాత్రమే కనిపిస్తున్నది. ముఖం స్పష్టంగా కన్పించటంలేదు. కాగా ఆమె తలమీద చెంగును ముసుగుగా వేసుకున్నది.

ఇంకా ఏవో అన్నది. అదంతా కృష్ణకు నేను ఫీజు చెల్లించినందుకు ఉక్రోషం. తను అడుక్కునే గతికి రాలేదన్న రోషం. ఆమె అటు వెళ్ళంగానే చప్రాసీ వచ్చాడు. హెడ్మాస్టరుగారి పిలుపు. వెళ్తుంటే సూర్యావర్తం మాస్టరు అన్నాడు. "భలే పట్టావులే గురూ!" అని. నాకేం అర్థం కాలేదు.

"ఏదో మంచివారనుకుంటే—మీరూ ఇట్లా చేస్తున్నారు. మీ పరస నాకేం బాగాలేదు...." ఈ రీతిగా సాగిన హెడ్మాస్టరుగారి చివాట్లు.

నేను చేసింది తప్పా? ఒకవేళ తప్పే. అయితే దానికింత రాద్ధాంతం దేనికి? ఈసార్వించిలా

41 వ పేజీ చూడండి



"అమ్మా! యిదుగో, మీ పుల్లిపొయ్యి కొబ్బోలు యిక్కడ క్రిందపడింది!"

చెయ్యకర్లేవి పోర్జింగ్ ఇస్తే—మళ్ళీ వస్తానా? అయినా జారిపడటంకి బ్బివ్వటం నాదే తప్పు.

మౌనంగా ఆయన మాటలన్నీ విన్నాను. ఎదురు చెప్పటం నా చేతకాని పని. వారు చెప్పిపెట్టినంతవరకూ కానిచ్చి తర్వాత నెమ్మదైన స్వరాన "చూడు నాయనా! ఆ పిల్ల ఏదో గుట్టుగా బతుకుతున్నది. ఇట్లా రచ్చకీడిస్తే మనకు ఒరిగే లాభమేముంది? దిక్కులేని వాళ్ళమీద, దరిద్రుల మీద నిస్సహాయులమీద ఇట్లా ప్రయోగాలు చేసినందువల్ల గొప్పతనం వస్తుందా?" అన్నాడు.

"రాదు! రాదు!" నాకు నేనే చెప్పుకున్నాను.

"నీ మంచితనంమీద నాకు నమ్మకం ఉంది. ఈ నమ్మకాన్ని నమ్మకంగానే ఉంచుతానని మాటియ్యి!" అన్నాడు చెయిచాచుతూ. యాంత్రికంగాను చెయ్యి ఆయన చేతిలో పడింది. "అలాగే" అన్పించింది ఏదో శక్తి నా చాత.

అరగంటసేపు ఆయన తెక్చరే సరిపోయింది. బయటికివచ్చి, జేబులో రూపాయలతో ప. ఖాఏకి పట్టిన చెమట తుడుచుని స్టాఫ్ రూములోకి రాగానే సూర్యావర్తం మాస్టరు ఇందాకటిలా నవ్వుతూ, "అదృష్టవంతుడివి గురూ! వెయ్యవలసినచోట హాగా వేశావు. మొదట మొరాయింపులు తప్పవులే. తర్వాత అదే లొంగుతుంది."

అందరిపీ నవిురి మింగేయ్యాలన్నంత కసి ట్టింది. మనస్సును ఎవరో బల్లెంతో పొడుస్తున్న బాధ. అక్కడ వుండలేక, స్కూలు ముందున్న ఆట స్థలంలోకి వచ్చాను. ఎవరూ లేరు. చప్రాసీ ఒకడు గడ్డిమొక్కలన్నీ, రాతి ముక్కలను ఏరివేస్తున్నాడు. ఆ చివరనున్న వేప చెట్టు క్రిందకువెళ్ళి కూర్చున్నాను. చివరిగంటలో అయిదో తరగతి పిల్లలను అల్లరి చెయ్యకుండా కూర్చున్నవాళ్ళ నెక్కక్కళ్ళనే ఇళ్ళకు పంపించమని మానిటర్‌తో చెప్పి, తలనొప్పిగా ఉందని హెడ్మాస్టరు గారితోచెప్పి ఇంటికి వచ్చాను. నా వాలకం చూసి శారద ప్రశ్నలు వేసింది. తలనొప్పిలాంటి అబద్ధాలు సమయానికి పనికి వస్తాయి. ఇప్పుడూ పనికి వచ్చాయి. ఏవో వంటింటి వైద్యపు మాత్రలు మింగక తప్పలేదు—చెప్పిన అబద్ధానికి.

ప్రతిరోజూ సాయంత్రం రోడ్డువెంట నడకకు వెళ్ళటం ఇక్కడికి వచ్చాకనే అలవాటయింది. అయిదున్నరవరకూ తలంతా దిమ్ముగాండి అట్లాగే పడుకున్నాను. మాటి మాటికీ సూర్యావర్తం మాస్టరు అన్న మాటలే నన్ను వేధిస్తున్నాయి. నా వాలకం ఇట్లాగే ఉండటం సంభవిస్తే—శారద అజమాయిషీలో వైద్యాలూ, లంఖణాలూ, బుద్ధిపుట్టే భూతవైద్యాలూ తప్పవు. లేచి స్నానంచేసి బయల్దేరాను.

"త్వరగారండి! అసలే నలతగా ఉన్నారు" హెచ్చరిక బయల్దేరుతూనే.

మామూలుగా నడుస్తున్నాను. మలుపు...... గుడిసె......మధ్యాహ్నపు సంఘటన గుర్తుకు రాగానే నడక హెచ్చించాను. అరుగుమీద కూర్చుని పలక మీద ఏవో వ్రాసుకుంటున్న కృష్ణ నన్ను చూసి లోపలకు వెళ్ళింది. నేను వీధి దాటేలోగా పరుగెత్తువచ్చి నన్ను కలుసుకుని "సార్! సార్!" అంది.

"ఏమిటి?" విసుగ్గా అన్నాను.

బిత్తరమొహంతో "మరే..... మరేమో అమ్మ

# రెండవ మలుపు

(21 వ పేజీ తరువాయి)

రమ్మంది!" అన్నది.

ఆశ్చర్య పడ్డాను......అట్లాగే మొరాయిస్తుంది. అన్న సూర్యావర్తం మాటలు గుర్తొచ్చినయి. నిజమేనా కృష్ణతల్లి అటువంటిదేనా? పొద్దున ఏడుస్తున్న కృష్ణ మొహం కళ్ళలో మెదిలి బాదప్పించింది. పొద్దున ఆ పిల్ల నటించలేదు. పిల్లలు అబద్ధాలూ, నాటకాలు ఆడలేరు. నేర్పినవాళ్ళు పక్కన లేకపోతే బయట పడతారు. ఇది నా స్వానుభవం.

"రాన్లే పో!" అనేసి వెనక్కి చూడకుండా వెళ్ళిపోయాను.

అలా వెళ్ళటం సమచిత మన్పించలేదు పిరికితనం. . . మొదటి నుంచీ నాలో ఈ పిరికితనమే ఉంది. అయినా ఒకవేళ ఆమె నన్ను సదుద్దేశ్యంతోనే పిల్పించిదేమో? నేనెందుకు అపోహ పడుతున్నాను?

ఎక్కువ దూరం నడవలేదు. నడవలేకపోయాను. ఆమెతో వెళ్ళి మాట్లాడాలనీ, ఇన్నాళ్ళుగా నేను చూడని ఆమెను చూడాలనీ, నేను చెసినది నేరం గాక పోయినా నా నోట వేసిన అభాండానికి సంజాయిషీ అడగాలన్న కాంక్ష — ఎక్కువయింది. తట్టుకోలేక వెనక్కి తిరిగి వచ్చాను. అక్కడికి రాగానే— మళ్ళీ ఏదో భయం. నేను లోపలకు వెళ్ళటం ఎవరయినా చూస్తే? అసలే పల్లెటూరు. ఇంత నిప్పు— గుప్పున అంటుకుంటుంది.

ఆ మలుపులోనే నిల్చుని తర్జన భర్జన చేసుకున్నా నెక పది నిముషాలు. పొద్దుగూకుతున్నది. గ్రామాల్లో అప్పటికే సరసంచారాలు తక్కువవుతాయి. పొలాల్లో నుంచి వచ్చిన శ్రామిక జీవులు హాయిగా నడుములు వాల్చేవేళ. ఇల్లాళ్ళు వంటావడ్డనతో తీరికలేని వేళ.

ఎవరూ రావటం లేదు. వచ్చే సూచనలూ లేవు. లేని ధైర్యంతో ఇంటి ఒక్క మెట్టు ఎక్కాను. తలుపు దగ్గరకు వేసి ఉంది. ఇల్లు చీకటిగా ఉంటుందేమో — దీపం వెలిగి ఉంది. కుట్టుమిషను టకటక. . . అందులో పాపమాటలు.

"వొరు మండుతున్నదే. . . ."

"మంచినీళ్ళు తాగు!"

"మొన్న కారమేను. నిన్న కారమే. . . ఇప్పుడు గూడా. . నే తిన్ను!"

"ఆకలయితే కడుపునొప్పి వస్తుంది— మొన్నటిలా. రేపు కరణం తాతగారి తోటలో ఏమన్నా తెచ్చి వండుతాలే!" ఆమె కంఠం.

"నేను విన్నదిగాణె, వాళ్ళమ్మ తిట్టింది!"

"వాళ్ళమ్మ కాదే మొద్దు! ఆయన భార్య!"

"భార్యంటే. . . ."


"నీ మొహం. తిను. . ."

ఇంకెక్కువసేపు నిల్చుంటే, ఎవరయినా అటు వచ్చి చూస్తారు. ఈ రవ్వంత ఉగ్గు విప్పాకణే కగా వారి ఇల్లంతా రాజుకుంటుందేమో! తలుపు తట్టాను. చెయ్యరాని పనేదో చేస్తున్నట్లు వణుకు పుట్టింది.

"ఎవరు? లోపలకు రండి. తలుపు తీసే ఉంది!"

తలుపు నెట్టుకుని లోపలకు వచ్చాను. నన్ను చూసి ఆమె గభాల్న నిల్చుని, నెత్తి మీదకు ముసుగు లాక్కుంది. కృష్ణకూడా నిల్చుంది. ఆ పిల్ల— తాటాకు చాప మీద కూర్చుని రొట్టె తింటున్నది. మిషనుకు, కంచానికి మధ్యనున్న దీపపు వెలుగులో— మిరపకాయలు కొట్టిన కారప్పొడి, రొట్టె అవుపిస్తున్నది.

"పిలిచారుట!" అన్నాను. కృష్ణ నావేపు చూసి, తల్లివేపు చూసింది. ఆమె నాకు పక్కవాటుగా నిల్చుంది. దీపానికి పైన ఉండటం వల్ల స్పష్టంగా ముఖం కన్పించటంలేదు.




"బాబూ! తమరు కరుణించాలి. ఆపరేషను చేస్తూ అబ్బాయి కడుపులో కత్తెర వొదిలేసి, దాన్ని తియ్యటానికి వందరూపాయలవుద్దంటే ఎల్లాగండి?..."

పాకెట్ ప్రెస్



పేర్లు, చిరునామాలు, ఉత్తరాలు, లేబెల్సు వగైరాలను దీని సహాయంతో ఇంట్లోనే చక్కగా ముద్రించుకొనవచ్చును. నెం. 1. రు. 2–75 లు. నెం.2. రు. 3-50లు. నెం.3. రు. 4-25 పై. స్పెషల్ రు. 5–50 లు. అత్యుత్తమమైనది. రు. 7–75లు. పోస్టేజి రు.1–95.

**AMERICAN STORE (KB-99)**
**265/12/1/C,**
**Gopal Lal Thakur Road, Calcutta-36.**

## పాదాలలో ఆనెలు

పాదాలలో ఆనెలు, కండలుపెరిగి, వ్రేళ్ళుపాతుకుపోయి పాదములు నేలపై బెట్టలేక రాళ్లుతగిలిన త్రుళ్లిపడువారు పైపూతగావాడిన వ్రేళ్ళతోసహా మాయంచేయగల సంజీవి. వెల పోస్టుఖర్చులతో రు.5–50 న.పై.

| | | |
|---|---|---|
| కొక్కోకము చిత్రపటములు గలది. | రు. | 1–50 |
| దాంపత్య రహస్యములు ... | రు. | 3–00 |
| తెలుగు హిందీ స్వయంశిక్ష | రు. | 4–50 |
| తెలుగు–ఆంగ్ల భాషాబోధిని | రు. | 5–00 |

పోస్టు ఖర్చులు ప్రత్యేకము.

**ప్రభ అండ్ కో.**
**3, మలయపెరుమాళ్ వీధి, మద్రాసు-1.**

**అతిమూత్ర రోగులందరికి ఉచిత సలహా**

మూత్రము ద్వారా చక్కెర వెలువడుట "మెల్లిటస్" అతిమూత్రవ్యాధి, (Diabetes Mellitus) చక్కెరలేకుండ తరచుగా మూత్ర విసర్జన జరుగుట "ఇన్‌సిపిడస్" అతిమూత్రవ్యాధి (Diabetes Insipidus) అనబడును. అమిత ఆకలి, దాహము, శరీరమంతా పోట్లు, బరువు తగ్గిపోవుట ఈ వ్యాధి యొక్క ముఖ్య చిహ్నములు. ఇవిగాక, చర్మవ్యాధులు, దురద, మూత్రకోశము, కాలేయము బలహీనమగుట మున్నగునవి గూడ పొడసూపవచ్చును. వీటికి వెంటనే తగుచర్య తీసికొనకున్నచో దృష్టిమాంద్యము. నిద్రలేమి, కీళ్లవాతము, మానసిక శారీరక శ్రమలయందు అయిష్టత మున్నగువాటికి దారి తీయ వచ్చును. ఇటువంటి లక్షణములతో బాధపడుచున్న రోగులు, ఇన్‌జెక్షన్లు, కఠిన పత్యములు, ఉపవాసములు లేకుండ తమ వ్యాధిని నివారణ చేసుకొనుటకు తగిన ఉచిత వైద్యసలహా కొరకు మాకు వ్రాయవచ్చును. మించిపోకముందే మాకు వ్రాయండి.

**VENUS LABORATCRIES** (A' M.)
**P. O. Box No. 587 Calcutta-1.**

# రెండవ మలుపు

"అవును! క్షమాపణ చెప్పుకుందామని ?"

"ఎందుకు ? క్షమించండి. నేనే ఆ పని చెయ్యాలి. ఒకటి నిజం. నేను దురుద్దేశ్యంతో పాపకు జీతం చెల్లించలేదు. పసిపిల్ల కోసం ఏదన్నా చేస్తున్నప్పుడు, దురుద్దేశ్యంతో చేసేటంత పిచత్వం నాలోలేదు !"

"నాకు తెలుసు !" దృఢమైన స్వరం ఆమెది.

"తెలుసా ?" ఎలా తెలుసో నాకు తెలియలేదు.

"ఆఁ ! మధ్యాహ్నం పూట పాపకిస్తే మళ్ళీ డబ్బు పారేస్తుందని నేనే ఫీజుకట్టాలని వచ్చాను. విశాలాక్షి గారు మీరు కట్టేనట్లు చెప్పారు. అందుకు నేనేమీ అనుకోలేదు. కాని— వెనక ఎవరో— గాలి విసుర్లు విసిరారు. . . నటించక తప్పలేదు."

"సూర్యావర్తం పట్టే నోటి దురుసు. . ."

"అయినా, కాకున్నా మనుసంగా ఉంటే అదే ఊహాగా, లేనిపోని ప్రచారాలు జరుగుతాయి. నా ఉనికిని గూర్చి నాకే భయములేదు. ఇదంతా మీ కోసమే. . . మీ మంచికోసమే ?. . ."

"నా మంచికోసమా ?"

"అవును ! అసూయకురాలయిన మీ శారద, నాలుగేళ్ళు నిండని మీ చిట్టితల్లి. . ."

"ఓహో ! చాలు.." ఎందుకో ఆవేశ పడ్డాను— నాకే తెలియదు. రెండు నిముషాలు స్తబ్దంగా గడిచాయి. కృష్ణకిదేమీ అర్థం కావటం లేదు. అసలు నాకయితే గదా ? ఆమే మళ్ళీ అంది. "వెళ్ళండి ? వెళ్ళండి ! ఎవరన్నా చూస్తే విష ఫలితాలు కలగవచ్చు. ఇది చెప్పటానికే పిలిపించాను. కనీసం మీరయినా సుఖపడితే నేను సంతోషిస్తాను. ఒకసారి చేసిన అపకారానికి పడిన శిక్ష చాలు. నేను మీ శ్రేయోభిలాషినే. నా పాప సాక్షి. . . నేను మీ శ్రేయోభిలాషినే ఆమె గొంతు గద్గదమైంది. మాట పెగులలేదు.

శ్రేయోభిలాషి, శిక్ష, అపకారం— నాకేమీ తలకెక్కలేదు. ఆమె అంటూంది. "వెళ్ళండి ! పిల్ల పోండి మాస్టారూ !. . ."

పిలిచినప్పుడు రావటానికి, పొమ్మంటే పోవడానికి కనీసం చేతిలో కీలుబొమ్మనా? అసలెవరు నాతో ఎందుకిలా మాట్లాడుతున్నది ? నా మాటలు నా నోటి నుంచి బయటికి వచ్చినట్లు నీకు సరిగా తెలియదు. ఆమె జవాబును బట్టే తెలుసుకోటం.

"గుర్తిస్తే బాధపడతారు. పాపకు మీ పేరే పెట్టుకున్నాను. నా ముఖాన్ని చూడాలని అనుకుంటున్నారా ?"

"ఆఁ ! ఆఁ !"

"కృష్ణ పోలికల్లో మీకు వసూ— కన్పించటం లేదా ?"

ఉలిక్కి మొహం మీద బాదినట్లయింది. ఆ మాట వినగానే ఏదో ఆవేశం. ఆమె చెయ్యి పట్టుకుని నా వైపు తిప్పుకున్నాను. ముసుగు జారిపోయింది. కృష్ణ భయంతో తల్లిని కౌగిలించుకుంది. ముఖం మీద పడిన వెలుగు— వసుంధరనే చూపించింది.

"మున్నీనా?" వెనక్కి వేసిన అడుగుల్తో తలుపు కొనుక్కున్నాను. అయితే అనుకున్నట్లు వసు ఎక్కడో సుఖపడటం లేదన్న మాట ! నా సౌఖ్యం లోనే— నా వెనుకే కంటకాలు గుచ్చుకున్న దేహంతో పడుతూ లేస్తూ పయనిస్తున్నది. . . లోకంలో అనుభూతమైన మోహం వసూపట్ల గూడా. . దిప్పుడా. . .

"నువ్వు... నువ్వూ... మోసపోయావా? వసూ!"

జరిగిన నిజానికి సాక్ష్యంగా మెరుస్తున్న రెండశ్రుబిందువులు బుగ్గల మీదుగా జారి, మరో ప్రత్యక్ష సాక్షి— కృష్ణ తల మీద పడ్డాయి.

అక్కడ ఒక్క క్షణం గూడ ఉండలేక పోయాను. శరీరమంతా మూసలో వేసి కాలుస్తున్నట్లుంది. గుండెను కోస్తున్న కత్తిలాంటి భావం. మస్తిష్కంలో విరిగిన జ్ఞాపకాల ముల్లు కలుక్కుమంది. అంతర్యంలో గాయం కదిలింది.

* * *

వసుంధర పతనానికి బాధ్యత నాదే. ఆరోజుల్లో ఎన్నోసార్లు తన అంతర్యాన్ని నాకు బోధపరచాలని చూసింది. స్త్రీ కనుక తనయి తాను అడుగలేకపోయింది. అర్థమయినా— మిన్నకుండా పూరుకున్నాను. ఆమె అన్నట్లు ఏ దుష్పరిణామాలకు బాధ్యత వహిస్తానో నన్న భయంచేత, తొందరపడి పెళ్ళాడితే రెండు జీవితాల సమస్యయంతో ఏ అదనపు భారాన్ని వహించి నడుము విరగ్గొట్టు కొంటావోనని మనసులో మాటకు తాయిదా వేయించాను.

వసు ఉద్విగ్న తత్త్వం గలదని తెలిసే, ప్రేమ పేరుతో ఆమెకు ఆశలు కల్పించాను. పిరికితనానికి మారు పేరును, సంస్కారాన్ని, అడ్డంగా ఆమె ప్రణయానికి ప్రతిస్పందన లేక నేను ప్రవర్తించాను. ఆమె ప్రేమ, ప్రణయమూ, అన్నీ అంటే, నాలోని బలహీనతలన్నీ గాలిలయ్యాయి. దావాగ్ని రగుల్కుంది.

నేను చటుక్క పడక పోయినా వసు— ఎక్కడో సుఖంగా జీవిస్తూ వుండేదేమో ? ఆమెను అన్ని విధాలా పాతాళానికి తీసుకెళ్ళింది నేనే.... నేనే....

"నువ్వే.... అంతరాత్మ అరిచింది. ఏం చెయ్యను.... దీనికి ప్రాయశ్చిత్తం ఏం చెయ్యను? అన్ని ప్రశ్నకు— ఏడవమన్న జవాబు.... మిగిలిందీ అదే. చేసిన అన్యాయానికి ఏడవటం కన్నా మిగిలిందేముంది ?

నేను వచ్చానని, గదిలోకి రెండవ దీపాన్ని వెలిగించి తెచ్చింది శారద. నన్ను చూసి "తల నొప్పి తగ్గలేదా ? అట్లా ఉన్నారేం ?" అంది.

"ఏమీ లేదు ?"

"ఏం లేక పోటమేమిటి ?.... అంటూ దీపాన్ని ముక్కాలి పీటమీద పెట్టి నా వేపు చూసి ఆశ్చర్యపడి "ఆ కన్నీళ్ళేమిటి ?" అంది.

తడుముకున్నాను. చేతికి తడితగిలింది. ఏం జవాబు చెప్పాలో తోచలేదు. నిజం చెప్పే ధైర్యం, సమర్థత నాకులేదు. ఎదురుగా, ముప్పయ్యేళ్ళనాడు నన్ను కని మరణించిన అమ్మ ఫోటో అక్షపించింది. నేను స్వయంగా చూడని ఆమెను తల్చుకుని ఎన్నడూ కంట తడిపెట్టక పోయినా—

"అమ్మ గుర్తుకు వచ్చింది !" అన్నాను.

శాశ్వత తెల్లమొహం వేసి నన్ను చూస్తున్నది! ★